


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 2 | జూలై | 2023 | పేజీలు : 6


# ప్రతి జిల్లాలో రేడియాలజీ

- ప్రభుత్వం ఆధునిక వసతులతో మారుమూల గ్రామంలో మెరుగైన వైద్యసేవలు
- డయాగ్నోస్టిస్ హబ్ ద్వారా 134 రకాల ఉచిత పరీక్షలు
- పాథలాజీ ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కృషి
- ఏఎన్ఎం సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి
- డయాగ్నొస్టిక్ హబ్, 5పడకల డయాలసిస్ కేంద్రం ఆన్‌లైన్‌లోప్రారంభం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు



పెద్దపల్లి, జులై 01( మనం ప్రతినిధి): రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో సైతం ప్రభుత్వం ఆధునిక వసతులతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నదని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 8పాథలజీ, 16రేడియాలజీ, డయాలసిస్ కేంద్రాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విఫ్ టి.భానుప్రసాద్ రావు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేతా మోహంతి, వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా. అజయ్‌లతో కలిసి రంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి నుంచి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, పాల్గొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్న వైద్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కరోనా లాంటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వైద్యుల సేవలు అపూర్వమైనవని మంత్రి కొనియాడారు ప్రభుత్వ మిగతా 2లో..

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్4 పరీక్షలు



6 లో

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

## అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసుల కొరడా

రూ.13.95 లక్షల నగదు స్వాధీనం

5 లో



## క్యాప్సికం మాలల అలంకరణలో

# శ్రీదుర్గాభవానీ



కరీంనగర్,జూలై1( మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్ లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని క్యాప్సికం మాలలతో అలంకరించారు. ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

### 25వ తేదీ వరకు వివరాల నమోదుకు అవకాశం

### జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్




కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 1 (మనం న్యూస్): ఇంటర్మీడియట్ రెగ్యులర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల గడువు ఈ నెల 25 వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు సెక్రటరీ ఆదేశాల మేరకు కళాశాలల్లో సకాలంలో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ, 32 ప్రభుత్వ రంగ, ఐదు ప్రైవేటు జూనియర్ కళాశాలలు గుర్తింపు పొందిన కళాశాలలు బోర్డు నిబంధనల మేరకు ప్రవేశాలు నిర్వహించాలని తెలిపారు. ఆన్ లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థుల ఫొటో, సంతకాలతో పాటు అన్ని వివరాలు సకాలంలో నమోదు చేయాలని ఆయన తెలిపారు.

## బిసి రాజ్యాధికార సమితి ఉత్తర

## తెలంగాణ అధికార ప్రతినిధిగా రాజశేఖర్ గౌడ్



కరీంనగర్, జులై 1 (మనం న్యూస్): బిసి రాజ్యాధికార సమితి ఉత్తర తెలంగాణ అధికార ప్రతినిధిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్‌ను నియమిస్తూ, సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. సమాజంలో బిసి లకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం ప్రశ్నించాలని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బిసి రాజ్యాధికార సమితి జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బిసి విద్యార్థులు, యువత ,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.

# ప్రతి జిల్లాలో రేడియాలజి

మొదటి పేజీ తరువాయి..

దవాఖానకు చికిత్స కోసం వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం డయాగ్నస్టిక్ హబ్‌లను ఏర్పాటుచేసిందని, దీని ద్వారా ప్రజలకు సేవలు మరింత విస్తరించనున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు. గతంలో 57రకాల పరీక్షలు ఉచితంగా అందించామని, శనివారం నుంచి అదనంగా అనీమియా, యాంటి బ్యాక్టీరియల్ టెస్ట్, హర్మోనల్ టెస్ట్, క్యాన్సర్ పరీక్షలు, తలసేమియా, ఇమ్యూనో హిస్టోకెమిస్ట్రీ, హెచ్‌ఐవీ టెస్ట్, వైరల్ లోడ్ టెస్ట్ వంటి వ్యాధులను గుర్తించే మొదలగు 77పరీక్షలు అదనంగా అందించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాము మేరకు శనివారం 8 పాథాలజీ ల్యాబ్,16రేడియాలజీ ల్యాబ్‌లను ప్రారంభించుకున్నామని, ప్రతి జిల్లాలో రేడియాలజీ, పాథాలజీ ల్యాబ్‌లో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్ హబ్‌లో ఎక్స్‌రే, 2డీ ఈకో, మామ్మోగ్రామ్, అల్ట్రా సౌండ్, ఈసీజీ, యూసీజీ, పాథాలజీ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నామని, 134రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, విస్తృతంగా ప్రజలు అత్యధికంగా ఈసేవలు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి డయాగ్నిస్టిక్ కేంద్రంలో 4కోట్ల 39లక్షలు ఖర్చుతో మిషినరీ, 134 రకాల పరీక్షలు నిర్వహణ కోసం కోటి 70లక్షలు మొత్తం 6కోట్ల 9లక్షల ఖర్చు చేస్తుందని, డయాగ్నస్టిక్ కేంద్ర నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం మూడు కోట్లు వెచ్చించనున్నదని, పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం అయ్యే విధంగా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులు ప్రత్యేక శ్రద్ద చూపించాలని మంత్రి కోరారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో కోటి 25లక్షలతో నిర్మించిన డయాగ్నొస్టిక్ హబ్ భవనాన్ని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైద్యరంగంలో అద్బుతమైన మార్పులు వచ్చాయని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల నిర్మానం, నర్సింగ్ కాలేజీలు, మతా,శిశు, ఆరోగ్య కేంద్రాలు, ప్రతి నియోజకవర్గ పరిధిలో డయాలసిస్ కేంద్రం, ప్రతి జిల్లా కేంద్రంలో



డయాగ్నస్టిక్ హబ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. డయాలసిస్ కోసం గతంలో హైదారాబాద్ వెళ్లాల్సి వచ్చేదని, తెలంగాణ ప్రభుత్వం దాదాపు ప్రతి నియోజకవర్గ పరిధిలో అందుబాటులోకి తీసుకోచ్చిందని మంత్రి పేర్కోన్నారు. జిల్లా ఆసుపత్రిలో కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఐదు పడకల డయాసిస్ సెంటర్‌ను,ఫిజియోథెరపీ కేంద్రం, సైకాలజీ, మెంటల్ హెల్త్ క్లినిక్ యూనిట్‌లను మంత్రి ప్రారంభించారు.

### పోడు పట్టాల పంపిణీ

అనంతరం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లాలోని 4గిరిజనులకు ఒక ఎకరం 39గుంటలకు సంబంధించిన పోడు పట్టాలను రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ, కుమార్‌దీపక్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు అనంతరెడ్డి, పెద్దపల్లి జెడ్పిటీసీ బండారి రాంమూర్తి, ప్రజాప్రతినిధులు, జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్‌కుమార్, డి.సి.హెచ్.ఎస్ డా.శ్రీధర్, వైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాన్యుల కష్టాలు పట్టని కెసిఆర్ సర్కార్‌ను గద్దె దించాలి

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

జగిత్యాల ప్రతినిధి, జూలై 1 (మనం న్యూస్): సామాన్యుల కష్టాలు పట్టించుకోని కెసిఆర్ సర్కార్‌ను రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహారాష్ట్రకు ఆరు వందల కార్లల్లో ప్రచారానికి వెళ్ళిరావడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ కు దొరికిన సమయం, రాష్టంలోని సామాన్యుల కష్టాలు తెలుసుకోవడానికి లేకపోవడం బాధాకరమన్నారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అమాంతం పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని, ఇందుకు ప్రభుత్వం కూరగాయలపై సబ్సిడీ ఇచ్చి రైతులను, వినియోగదారులను ఆదుకోవాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 9 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుందని విజయలక్ష్మి గుర్తు చేస్తూ, కెసిఆర్ ప్రభుత్వం పేదలను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఆకాశానికంటిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలను తక్షణమే తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు అల్లాల సరిత, చిట్ల లత, నాగిరెడ్డి రజిత, లత, రూప, సౌజన్య, నాయకులు మన్సూర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ముంజాల రఘువీర్ గౌడ్, గోలి శేఖర్, రజినీకాంత్, రియాజ్, సంతోష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు బిజెపి

## రాఘవేంద్ర హాస్పటల్‌లో ఘనంగా జాతీయ డాక్టర్స్ డే దినోత్సవం



కరీంనగర్,జూలై1( మనంన్యూస్)కరీంనగర్ లోని రాఘవేంద్ర హాస్పిటల్‌లో జాతీయ డాక్టర్స్ డే దినోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. శరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ జి. శృతి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అనంతరం డాక్టర్ జి. శరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ జి. శృతిలు మాట్లాడుతూ వైద్యం అంటే ఓ వ్యక్తి కాకుండా మనుషులను బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేయడం గొప్ప వరంగా భావిస్తున్నట్లు అన్నారు. ప్రజలకు సేవ చేయను లక్ష్యంతో వైద్య వృత్తిని ఎంచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర అడ్మినిస్ట్రేటివ్ వెంకటేశ్వరరావు, సీనియర్ మెడికల్ రిప్రజెంటేటివ్ మనోహర్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది వివిధ కంపెనీల మెడికల్ మెడికల్ రిప్రజెంటేటివ్‌లు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ.శ్రావణి



జగిత్యాల,జూలై1 (మనం న్యూస్): బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన సందర్భంగా 'మహాజన్ సంపర్క్' అభియాన్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ.శ్రావణి, నాయకులు డా. శైలేందర్ రెడ్డి తో కలిసి శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ 'గడప గడపకు' బిజెపి కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాల గురించి ప్రజలకు వివరించారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలో కులమతాలకు అతీతంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని ముఖ్యంగా మహిళల ఆత్మాభిమానానికి సంబంధించిన ఇంటింటికి మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు బేటి బచావో బేటి పడావో, సుకన్య యోజన వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.దేశంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువచ్చి రైతులను ఆదుకున్న ప్రభుత్వం బిజెపియేనన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి, బిజెపి జగిత్యాల్ రూరల్ మండల అధ్యక్షులు నలువాల.తిరుపతి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి.కళావతి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క. జీవన్, బూత్ అధ్యక్షులు చేని శ్రీకాంత్, జంగ తిరుపతి, కళ్యాణ్, ఎక్కలదేవి మల్లేశం, ప్రసాద్, రవి, మనీ,మల్లేశం మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన ఎంఈవో భూమయ్య



వెల్గటూర్, జూలై 01(మనం న్యూస్):మండలంలోని అంబారిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న గుమ్మడి హరిణి జవహర్ నవోదయ విద్యాలయలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించిండం తో శనివారం మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పాఠశాల ఉపాధ్యాయులు హరిణి ని సన్మానించి, మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి ఉపాధ్యాయులు సత్తయ్య శ్రీదేవి మల్లేశం తదితరులు ఉన్నారు.

## వర్షాలు కురువాలని ఆలయంలో భజనలు



వీణవంక–జూలై 01 (మనం న్యూస్): వర్షాకాలం ప్రారంభమైన ఎండల తీవ్రత తగ్గకపోవడంతో సకాలంలో వర్షాలు కురువాలనే సంకల్పంతో శుక్రవారం రాత్రి మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రైతులు, గ్రామానికి చెందిన భజనమండలి సభ్యులు,భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు, నర్సింహచార్యులు, ఆలయకమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రౌండ్ లెవెల్ లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

ధర్మపురి,జూలై 01 మనం న్యూస్ : బిజెపి పార్టీని గ్రౌండ్ లెవెల్ లో పార్టీని బలోపేతం చేయడంపై బిజేపి దృష్టి సారిస్తుంది ఈ నేపథ్యంలో తుమ్మేనల నేరెళ్ల బుద్దేశపల్లి పరిధిలో గల శక్తి కేంద్రం అధ్యక్షులతో జూలై మూడో తారీఖు వరకు మేరా పోలింగ్ బూత్ సబ్‌సే మజ్బూత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సంగేపు గంగారం రాష్ట్ర దళిత మోర్చ కార్యదర్శి ఓరుగంటి చెంద్రశేఖర్,ఎంపీటీసీ అకుబత్తిని తిరుపతి,ఉపసర్పంచ్ అప్పాల మల్లేశం,సల్పకాలిక విస్తారక్ దానే మల్లయ్య,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు కొల రామన్న కడారి గంగాధర్,కొడగంటి కిరణ్,బూత్ అధ్యక్షుడు బత్తిని రాజన్న,వేముల రమేష్,పాల బుమేష్,మదిరే శశి,గంగాధర మధు,పెంట మహిపాల్,పోతం శెట్టి నర్సయ్య,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు తక్షణమే చేపట్టాలి



వీణవంక–జూలై 01 (మనం న్యూస్) : ఉపాధ్యాయుల బదిలీలు ,పదోన్నతలు రాష్ట్రప్రభుత్వం తక్షణమే చేపట్టాలని పలువురు ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుండి ఎలాంటి బదిలీలు, పదోన్నతలు లేక ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , భార్య భర్త ఇద్దరు ఉపాధ్యాయులు అయితే ఒకరుఒక దగ్గర మరొకరు మరోదగ్గర ఉండడంతో ఉద్యోగరీత్యా చాలా సమస్యలు పడుతున్నారని,ప్రభుత్వం స్పందించి పదోన్నతలు, బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు...వైద్యులకు సన్మానం



కరీంనగర్,తిమ్మాపూర్, జూలై 1 (మనం న్యూస్): లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ నేత్ర వైద్యశాలలో శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు డా. విజయదేశ ముక్, డా.శ్వేత, డా. మెతుకు స్వాతి, డా. హారిక, డా.మైమునా మహావీష్, డా.స్వాతిశ్రీ లను కంటి దవఖానా హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. అపర్ణ రెడ్డి రీజినల్ హెడ్ యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలోని పలు విభాగాలను విక్షించి అభినందించారు. చైర్మన్ కొండ వేణు మూర్తి అభ్యర్తన మేరకు వెంటనే క్యాష్ డిపోజిట్ ఏటిఏం ను శాంక్షన్ చేశారు. ఇక ముందు యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా తరపున ఆసుపత్రికి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ప్రకాష్ హోల్ల, డా. మురళిధర్ రావు, కొల అన్నా రెడ్డి, క్లబ్ అధ్యక్షులు లంబు సుధాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్ కార్యదర్శి, క్లబ్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మన్నెంపల్లిలో...** జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు కళ్లెం రాజేశ్వర్ రెడ్డి,బొజ్జ ఎల్లయ్య, అరుకాల సత్తయ్య, కందుకూరి ఈశ్వరచారి,నాంపల్లి శ్రీనివాస్, తదితర వైద్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మని ఇస్తారని, వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా సేవ చేస్తున్న వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, వార్డు సభ్యులు నార్ల అశోక్ నాయకులు సానకొండ నరసింహస్వామి,దుర్గం మధునయ్య, పోతుగంటి శ్రీనివాస్,ఆసోద అంజయ్య, సుధగోని పరశురాములు, తాళ్లపల్లి కొమురయ్య, దుర్గం జంపయ్య, కొలిపాక రాజయ్య, నాంపల్లి తిరుపతి, బూడిద రమేష్, ఎండి మహమ్మద్, అసోద సురేష్, అనగోని శ్రీనివాస్,ఎండి జాఫర్, అహ్మద్, హమాదిషన్, పుట్టల మల్లయ్య, కొలకాని శేఖర్,రాధరపు శ్రీనివాస్,బీనపెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిసిల సంక్షేమానికి బిఆర్ఎస్ సర్కారు పెద్దపీట

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల జులై 1 (మనం న్యూస్): గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన బిసిల సంక్షేమం కోసం తెలంగాణ సర్కారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో బిసి భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం అందించడంతో పాటు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం తెలంగాణ బిసి సంక్షేమ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా శాఖ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సహాయమందిస్తానని హామినిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలోనే ఏ ప్రధాని, ముఖ్యమంత్రులు చేయని రీతిలో 12 బిసి ఆత్మ గౌరవ భవనాలకు కోకాపేట, ఉప్పల్ భగయత్ లో 87 ఎకరాల భూమి తో పాటు 95 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం కెసిఆర్ విజన్ కు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సతీష్ రాజు, కార్యదర్శి బండారి విజయ్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.యాకూబ్,యువజన జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్,కార్యదర్శి పంబాల రాం కుమార్, మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,విద్యార్థి



ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,మున్సిపల్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, నారాయణ, దేవేందర్,జిల్లా బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జూలై 1 (మనం న్యూస్): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడివెండి గ్రామంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహన్ని ఏర్పాటుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కొత్తపల్లి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు కురుమ సంఘం నాయకుల సమక్షంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల సత్యనారాయణ రెడ్డి, కురుమ సంఘం గౌరవాధ్యక్షులు కెంచ లక్ష్మీపతి, నాయకులు చిట్యాకి శ్రీనివాస్, గజ్జెల శివరాం, కెంచా చంద్రమౌళి, కూకట్ల కుమార్, సేవల్ల మల్లేశం, చిట్యాకి, రాజమల్లు, గుంటి మల్లేశం, సంద శీను, పెద్ది, మల్లేశం మాకల పోచమల్లు,కూకట్ల, మల్లేశం, ఎగుర్ల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల కోసం

## బిసి విద్యార్థి, యువజన సంఘాల ఆందోళన



కరీంనగర్ కలెక్టరేట్, జులై 1 (మనం న్యూస్): గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ , బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్లను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల స్కాలర్షిప్‌లు బకాయిలు పెండింగ్లో ఉన్నందువల్ల కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. తక్షణమే పెండింగ్ లో ఉన్నఫీజు బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సందబోయిన ప్రసాద్, విద్యార్థి సంఘం అధ్యక్షులు అనిల్ యాదవ్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు కొలనూరు భార్గవ్, దుబ్బాసి ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## సిఏ ఫార్మేషన్ డే సందర్భంగా రక్తదానం



కరీంనగర్, జూన్ 1 (మనం న్యూస్): 75వ సిఏ ఫార్మేషన్ డే పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచ్ బ్లడ్ సెంటర్ లో చైర్మన్ రేణుకుంట సతీష్ చైర్మన్, సెక్రటరీ వెన్నం మల్లేశం ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పది మంది చార్టెడ్ అకౌంటెంట్‌లు రక్తదానం చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎల్ఎన్.రెడ్డి, డాక్టర్ మానసవీణలతో పాటు రక్తదానం చేసిన సిఏలను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవ రెడ్డి , సెక్రటరీ ఊట్కూరి రాధాకష్ణరెడ్డిలు ఘనంగా సన్మానించారు.

## బిజెపి బూత్ కమిటీల సమావేశం



చిగురుమామిడి, జులై 1 (మనం న్యూస్): బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, రేకొండ శక్తి కేంద్ర పరిధిలోని వివిధ బూత్ కమిటీల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల విస్తారక్ ఓం శరవన్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బిజెపిని మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మీనారాయణ , ప్రధాన కార్యదర్శి, రేకొండ శక్తి కేంద్ర ఇంఛార్జి పైడిపెల్లి శ్రీనివాస్, నవాబుపేట శక్తి కేంద్ర ఇంఛార్జి సయ్యద్ షరీఫ్, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గుల్ల కిష్టయ్య, బూత్ అధ్యక్షులు పిల్లి తిరుపతి, గుల్ల రాజు, కల్వల సంపత్ రెడ్డి, శ్రీమంతుల వెంకటస్వామి, గోపగాని శ్రీనివాస్, దాసరి సాగర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో వంద శాతం ఫీజు రాయితీ కల్పించాలి

### పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్‌లు మంజూరు చేయాలి

### టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు రహమాన్

కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 1 (మనం న్యూస్): జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల్లో వంద శాతం రాయితీ కల్పించాలని టియూడబ్ల్యూజే ( ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ కలెక్టర్‌ను కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులతో కలిసి బోర్కడే హేమంత్ సహదేవరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ గతంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో వంద శాతం రాయితీ కల్పించినట్లు, ఈ విద్యా సంవత్సరానికి కూడా రాయితీ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో రెండో విడత అక్రిడిటేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటికే కాలయాన అయినందున జర్నలిస్టులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రెండో విడత అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని కోరారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేవునూరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్, సంఘం జిల్లా నాయకులు సురేష్ చారి, మిలీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దుద్దిల్ల పరమార్శ

### మెరుగైన వైద్యం అందించాలి ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు



రామగిరి,జూలై 01 మనం న్యూస్ : శనివారం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో శుక్రవారం రామగిరి మండలం కల్వచేర్ల వద్ద లారీ బైక్‌ను ఢీ కొట్టడం వల్ల ప్రమదవశాత్తు కారుపాకల సిద్దార్థ్‌కి (7 సంవత్సరాలు) రెండు కాళ్ళు నుజ్జు కావడం వల్ల కారూపాకల సిద్దార్థ్ ని హైదరాబాద్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా సిద్దార్థ్‌నీ పరామర్శించి,సిద్దార్థ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య సిబ్బందిదో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ఏఐసీసీ సెక్రెటరీ,మాజీ మంత్రి,ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు,శుక్రవారం ఇదే ప్రమాదంలో కారుపాకల సిద్దార్థ్ తండ్రి కారుపాకల సతీష్ చనిపోయారు.

# ఉచితంగా కంది విత్తనాలు అందిస్తాం

## మంచి గిట్టుబాటు ధర ఉంది కేవీకే సైంటిస్టులు

రామగిరి,జూలై 01 మనం న్యూస్ : రామగిరి ఖిల్లీ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ద్వారా ఉచితంగా కంది విత్తనాలు అందిస్తామని కేవీకే సైంటిస్టులు డాక్టర్ పిల్లి కిరణ్ (సాయిల్ టెస్ట్),డాక్టర్ టి.వినోద్ కుమార్ (వ్యవసాయ విస్తరణ)లు అన్నారు. శనివారం రత్నాపూర్ గ్రామంలో కంది పంట ఆవశ్యకతపై సర్పంచ్ ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. టిబిఆర్ జి-59 తాండూరు సీడ్స్ వంగడాలు ఉచితంగా 50 ఎకరాలకు అందిస్తామని వారు తెలిపారు. జూలై 150-30వ తేదీలోగా కంది పంట వేయాలని వారు సూచించారు. 170 రోజులలో పంట చేతికి వస్తుందని,ఉచితంగా సీడ్స్‌తో పాటు కలుపు మందు ఇస్తామని తెలిపారు. క్వింటాల్ కంది ధర రూ.8200 వరకు ఉందన్నారు. ఎకరానికి 8 క్వింటాల వరకు పంట వస్తుందని తెలిపారు.పత్తి పంటలో అంతర్గత పంటగా కంది పంట వేయవచ్చునన్నారు. కంది విత్తనాలు బుధవారం రైతులకు గ్రామ పంచాయతీ ఆవరణలో అందిస్తామని,కావలసినవారు కెవికేలో ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్‌తో సంప్రదించాలని వారు కోరారు. సమావేశంలో రైతులు సందేవేన కుమార్,భద్రపు కృష్ణ,పానగంటి ప్రశాంతఖ్,కొండు నగేష్,




సోమరపు కనకయ్య,భద్రపు శంకరయ్య,ధర్మల సంజీవ్,మేకల కొమురయ్య, యుక్కెర రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెలలో 116 శాతం ఉత్పత్తి సాధించిన రామగుండం-3



రామగిరి,జూలై 01 మనం న్యూస్ : రామగుండం-3 ఏరియా జూన్ నెలలో 3.7 లక్షల టన్నులకు 4.28 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 116 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఓసి-1 నుండి 139 శాతం,ఓసి-2 నుండి 86 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని,మొదటి త్రైమాసికం ఏప్రిల్ నుండి జూన్ వరకు ఆర్జీ-3 ఏరియా 101 శాతం ఉత్పత్తి సాధించిందని.మట్టి తొలగింపు జూన్ నెలలో 71 శాతం,మూడు నెలలలో 66 శాతం అర్జీ-3 సాధించింది. ఓసి-1 సిహెచ్‌పి నుండి జూన్‌లో 6.62 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని,ఉత్పాదకత ఓసి-1-12.25,ఓసి సాధించగా ఏరియా మొత్తం మీద 8.96 ఓయమ్మెస్ సాధించింది. ఇందుకు సహకరించిన కార్మికులకు కార్మిక నాయకులకు అధికారులకు సూపర్వైజర్లకు శనివారం జరిగిన ప్రెస్మీట్‌లో ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్ రావు ధన్యవాదాలు తెలిపారు. జియం ఏపిఏ కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిలో ఈ జూన్ నెలలో 1.43 లక్షల టన్నులకు గాను 1 లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి 70 శాతం ఉత్పత్తి జరిగిందన్నారు. రాబోయే రోజులలో అండర్ గ్రౌండ్‌కు సంబంధించిన అన్ని టెక్నాలజీలు ఏఎల్పిలో అందుబాటులో ఉంటాయి అని తెలిపారు.ఈ ప్రాతికేయ సమావేశంలో ఏరియా ఇంజనీర్ ఎలీషా,పిఓ ఓసి-1 రాధాకృష్ణ,పిఓ ఓసి-2 నరేందర్,ఏజియం ఫైనాన్స్ శ్రీనివాసులు,డిజియం ఐఇడి చంద్రశేఖర్,డిజియం సివిల్ పద్మరాజు,డీవైపియం రవీందర్‌రెడ్డి,డివైపియం మారుతి పాల్గొన్నారు.

## బిజెపి మండల శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం



మానకొండూరు, జులై 1 (మనం న్యూస్)ః మానకొండూరు మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తమిళనాడుకు చెందిన పార్టీ స్వల్పకాలిక మండల్ విస్తారక్ వెంకటేష్‌ను బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మలు ఘనంగా సత్కరించారు. అనంతరం మానకొండూర్, లింగాపూర్, ఖాదరగూడెం, చెంచర్ల, ముంజంపల్లి, గ్రామాలలో పోలింగ్ బూత్ పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విస్తారక్ వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ సుస్థిర పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యకర్తలు తమ బూత్ లలో దృఢంగా పనిచేస్తూ 'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్' అనే నినాదంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అప్పని తిరుపతి, మియాపురం లక్షణాచారి, మొగిలి శ్రీనివాస్, సొన్నకుల శ్రీనివాస్, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, ఆరెల్లి శ్రీహరి, గాడిచర్ల భూమయ్య, చొప్పరి అశోక్, నందగిరి బలరాం, బోయిని అభిషేక్, వైదిక్ రావు, భరత్, శ్యామ్, అనిల్ మాదాసు కుమారస్వామి, కొమ్మ అనిల్, శ్రావణ్, చందు, కొండ్ర సురేష్, కొండ్ర స్వప్న, తాల్ల అంజయ్య, మీస రాకేష్, అఖిల్, ఎదులాపురం అశ్వన్ తేజ, సింగిరెడ్డి రమణారెడ్డి, బొల్లబత్తుల సదానందం, తంగళ్ళపల్లి సంపత్, కుమార్, నరేష్ ,సంపత్ పాల్గొన్నారు.



## కొండపలకలలో బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం

మానకొండూరు, జులై 1 (మనం న్యూస్)ః మానకొండూరు మండలం కొండపలకల బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జిల సమావేశం శనివారం జరిగింది. ఈ సంద ర్భంగా తమిళనాడుకు చెందిన మండల స్వల్ప కాలిక విస్తారకులు వెంకటేష్‌ను బిజెపి మండల ఉపాధ్యక్షులు శీలం కుమార్ యాదవ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆడప రవిలు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, నాయకులు పూదరి రమణ గౌడ్, సాయవేణి నాగరాజు, గట్టు మల్లేష్ గౌడ్, కుక్క కొమురయ్య, బూత్ అధ్యక్షులు శాతరాజు శ్రీనివాస్, బొడ్డు సాయిలు, బండి కుమార్, మిట్టపల్లి శంకర్, మట్టపెల్లి శంకర్, కొండపలకల బొందయ్య, గట్టు మోహన్, సప్పట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసుల కొరడా

### రూ.13.95 లక్షల నగదు స్వాధీనం

సిరిసిల్ల, జులై 1 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అక్రమ వడ్డీ వ్యాపారుల ఇండ్లపై పోలీసులు శనివారం ఆకస్మికంగా దాడులు జరిపారు. ఈ సందర్భంగా 14 పోలీసు బృందాలు ఏకకాలంలో దాడులు జరిపి 13లక్షల95వేల120 రూపాయల నగదుతో పాటు 4కోట్ల19లక్షల 9వేల250 రూపాయల విలువగల చెక్కులతో పాటు, 141 లాండ్ రిజిస్ట్రేషన్ పేపర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు మొగిలి, ఉపేందర్, కృష్ణ, కరుణాకర్, వెంకటేష్, ఎస్సైలు మారుతి, కిర ణ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, బాలకృష్ణ, వెంకట్రాజం, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ అండ్ టి సేఫ్టీ డే సందర్భంగా రక్తదాన శిబిరం




రామగిరి,జూలై 01 మనం న్యూస్ : ఎల్ అండ్ సేఫ్టీ డే సందర్భంగా 04 జూలై 2023,జ్ఞాపకార్థం (సహ వ్యవస్థాపకుడు మిస్టర్ హెన్నింగ్ హోల్క్ లార్సెన్ 116 వ పుట్టినరోజు),ఎల్ అండ్ టి లిమిటెడ్ రామగుండం ప్రాంత సిబ్బంది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల శాఖతో కలిసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎల్ అండ్ టి రామగుండం ఏరియా మేనేజర్ బి.లక్ష్మి మోహన్‌రెడ్డి,జెజె పాండియన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరితో 30 మంది ఎల్ అండ్ టీ ఉద్యోగులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. కాసర్ల శ్రీనివాస్ మేనేజ్‌మెంట్ కమిటి సభ్యుడు మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మాట్లాడుతూ దానం చేసిన రక్తాన్ని ప్రధానంగా తలసేమియా పిల్లలకు ఉపయోగిస్తారని, పిల్లలు వారి తల్లిదండ్రుల నుండి ప్రభావితమయ్యే జన్యుపరమైన రుగ్మత,వాటిలో మనలా గా ఎముక మజ్జ నుంచి ఎర్రకణాలు ఏర్పడవు,వారు జీవించే వరకు ప్రతి 21 రోజులకు ఒకసారి ఎర్ర రక్త కణాలను ఎక్కించాలని. మా బ్లడ్ బ్యాంక్‌లో దాదాపు 1000 మంది తలసేమియా పిల్లలు నమోదు చేసుకున్నారని,మా బ్లడ్ బ్యాంక్‌లో రోజూ 30-40 మంది పిల్లలకు ఉచితంగా రక్తం ఎక్కిస్తారని తెలిపారు. అలాగే రక్తదానం చేసిన సభ్యులందరికీ ప్రశంసా పత్రాన్ని అందించారు.

## అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసుల కొరడా

### రూ.13.95 లక్షల నగదు స్వాధీనం



సిరిసిల్ల, జులై 1 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అక్రమ వడ్డీ వ్యాపారుల ఇండ్లపై పోలీసులు శనివారం ఆకస్మికంగా దాడులు జరిపారు. ఈ సందర్భంగా 14 పోలీసు బృందాలు ఏకకాలంలో దాడులు జరిపి 13లక్షల95వేల120 రూపాయల నగదుతో పాటు 4కోట్ల19లక్షల 9వేల250 రూపాయల విలువగల చెక్కులతో పాటు, 141 లాండ్ రిజిస్ట్రేషన్ పేపర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు మొగిలి, ఉపేందర్, కృష్ణ, కరుణాకర్, వెంకటేష్, ఎస్సైలు మారుతి, కిర ణ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, బాలకృష్ణ, వెంకట్రాజం, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శించే నైతికత ప్రవీణ్ రెడ్డికి లేదు

### నియోజకవర్గ అభివృద్ధి కానరావడం లేదా..?

### ఎంపిపి కొత్త వినీత



చిగురుమామిడి, జులై 1 (మనం న్యూస్): హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ ను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డికి లేదని చిగురుమామిడి ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపిపి కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ లో జరిగిన అభివృద్ధి అంతా ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసింది కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న సతీష్‌కుమార్‌పై విమర్శలకు పాల్పడడం సరైంది కాదన్నారు. మెట్ట ప్రాంతమైన ఈ ప్రాంతానికి నీటిని తరలించడంలో ఎమ్మెల్యే పాత్ర అమోఘమని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి రావడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. మండలంలో ఎనిమిది గ్రామాలకు మిడ్ మానేరు ద్వారా సాగునీటిని అందిస్తున్నారన్నారు. గ్రామ గ్రామాన సిసి రోడ్లతో పాటు రవాణా సౌకర్య కోసం రోడ్డును వేయించిన ఘనత ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కే దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో తెలుపాలని ఆమె సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, జమున, కొత్తూరు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నగునూర్‌లో బిజెపి 'మేరా బూత్ సబ్ సే మజ్ బూత్'



కొత్తపల్లి, జూలై 1 (మనం న్యూస్): కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జి ఆవుల సునీల్ ఆధ్వర్యంలో శనివారం శక్తికేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన పార్టీ అల్పకాలిక విస్తారక్ శ్రీనివాసన్ పులమాధన్, బిజెపి మండల ఇంచార్జి, జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్య నారాయణరావు, కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై రాబోయే కాలంలో పార్టీని ముందుకు తీసుకెళ్లే విషయమై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ కుటుంబ సభ్యులు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని, రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే బిజెపికి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. తొమ్మిదేళ్ల పాలనలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. దేశ ప్రజల అభ్యున్నతి, దేశ సమగ్రాభివృద్ధి కోసం మోడీ చేస్తోన్న కృషిని, ప్రజలకు అందుతోన్న సంక్షేమ ఫలాలను ఇంటింటా ప్రచారం సాగించి, మోడీకి మద్ధతుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒబిసి సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దీపక్ తేజ, మండల ప్రధాన కార్యదర్శి హరీష్, బిజెపి బూత్ అధ్యక్షులు శేఖర్, రాజు, హరీష్, నాయకులు మోహన్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్ ,వినయ్, రాజు, సాయి, పవన్, సంజయ్, అఫ్రోజ్, సచిన్, చారి, ఉదయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జూలై 01( మనం న్యూస్): వైద్య వృత్తి పవిత్రమైనదని,వైద్యుల సేవలు వెలకట్ట లేనివని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శనివారం గాంధీ నగర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ ,పెన్షనర్ల,టీ బీసీ జేఏసీ సంఘాల ప్రతినిధులు ఆ సంఘాల అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి , ఎమ్మెల్యే సేవలను గుర్తు చేసేలా మెమోంటోలు అంద జేసీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా వైద్య శాఖ అధికారి పుప్పాల శ్రీధర్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అందుబాటులో విద్యా,వైద్యాన్ని నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. దవాఖానల్లో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు .సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా పనిచేస్తూ వైద్య సేవలు ప్రజలకు అందించిన అయిన డాక్టర్ బి.సి.రాయ్ వలెనే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేత్ర వైద్యునిగా సైతం పనిచేస్తూ లక్షలాది మంది నిరుపేదలకు ఆపరేషన్లు చేసి కంటి చూపు నిచ్చారని కొనియాడారు.60 ఏండ్లలో జరుగని అభివృద్ధి పనులుచరిత్రలో నిలిచి పోయేలా ఎమ్మెల్యే హయంలో జరిగాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,గౌరవ సలహాదారు జీఆర్.దేశాయ్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి. యాకుబ్,నాయకులు మానాల కిషన్,పి.సతీష్ రాజు,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఎక్బాల్, కె.సత్య నారాయణ, నారాయణ,దేవేందర్ రావు,మున్సిపల్ కౌన్సిలర్లు బాలే శంకర్ ,కూసరి అనిల్,పిట్ట ధర్మరాజు,పంబాల రాం కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్4 పరీక్షలు

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, జులై 01(మనం ప్రతినిధి): జిల్లాలో గ్రూప్-4పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. శనివారం గ్రూప్ 4పరీక్షల నేపథ్యంలో జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దాపూర్ లో తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 17వేల 927 మంది అభ్యర్థులు గ్రూప్ 4 పరీక్ష రాసేందుకు జిల్లాలో 43పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా ఉదయం గ్రూప్ పరీక్షకు 17వేల927మందికి అభ్యర్థులకు గాను 14వేల 378మంది అభ్యర్థులు హాజరుకాగా, 3వేల549మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఉదయం మొత్తం 80.2శాతం హాజరునమోదు జరిగిందని తెలిపారు. గ్రూప్-4మధ్యాహ్నం పరీక్ష కు జిల్లాలో 17వేల 927మంది అభ్యర్థులకు గాను 14వేల 327మంది అభ్యర్థులు హాజరు కాగా, 3వేల 600మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం మొత్తం 79.92శాతం హాజరు నమోదు జరిగిందని తెలిపారు. జిల్లాలో గ్రూప్ 4పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.



**మనం** **కావలెను**

జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో **విలేకరులుగా** పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు

**పెద్దపల్లి :** పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.

**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

**మనం**
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
**సెల్ : 83339 98076**